సాక్షి
ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 22 । జనవరి । 2023



దుర్గమ్మ సేవలో ఎమ్మెల్సీ రఘురాం

ఇంద్రకీలాద్రి: బెజవాడ దుర్గమ్మను సీఎం ప్రోగ్రామ్స్ సమన్వయకర్త, ఎమ్మెల్సీ తలశిల రఘురాం శనివారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు.



ముమ్మరంగా ఏర్పాట్లు

ఈ నెల 26వ తేదీన జరిగే గణతంత్ర దినోత్సవం నిర్వహణకు విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.



నేడు కానిస్టేబుల్ పరీక్షలు

పెనమలూరు: పోలీస్ కానిస్టేబుల్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆది వారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుంది.


శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

యన్.టి.ఆర్. జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 93929 17733 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
విజయవాడ వెస్ట్	రూ.645/-	జగ్గయ్యపేట	రూ. 755/-
విజయవాడ సెంట్రల్	రూ.645/-	తిరువూరు	రూ. 835/-
విజయవాడ ఈస్ట్	రూ.725/-	మైలవరం	రూ. 745/-
నందిగామ	రూ.680/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

ఉంగుటూరు మండలంలోని విందుపల్లి.. అదేనండీ ఇందుపల్లి గ్రామం పేరు చెబితే చాలు.. 'ఆహా ఏమి రుచి.. తినరా మైమరచి' అంటూ భోజన ప్రియులు పాట అందుకుంటారు. విందు ఎక్కడా.. అంటూ ఆరా తీస్తారు. పాకశాస్త్రంలో రాణిస్తున్న ఈ గ్రామస్తులు అభినవ నలభీములుగా పేరు పొందారు. రాజకీయ పార్టీల ప్లీనరీలైనా, సినిమా వేడుకలైనా, ప్రైవేటు పార్టీలైనా ఇందుపల్లి రుచులు ఉండాల్సిందే. వెయ్యి మంది నుంచి మూడు లక్షల మందికి ఒకేసారి షడ్రుచులతో వంటలు అందించే సామర్థ్యం వీరి సొంతం.



నలభీముల విందుపల్లి

- ఇందుపల్లి గ్రామంలో అత్యధికులు పాకశాస్త్రవేత్తలే..
- 25 రకాల బిర్యానీలు, 200 రకాల వంటల తయారీలో నిపుణులు
- మూడు లక్షల మందికైనా వంట చేసే సామర్థ్యం వారి సొంతం
- ఇతర దేశాలకు వెళ్లి తమ వంటలతో మెప్పిస్తున్న గ్రామస్తులు



వంటల్లో నిమగ్నమైన ఇందుపల్లి నలభీములు(ఫైల్). (ఇన్‌సెట్) వద్రాణపు కోటేశ్వరరావు(ఫైల్)



SUNDAY SPECIAL

సాక్షి ప్రతినిధి, విజయవాడ: ఉంగుటూరు మండలంలోని ఇందుపల్లి ఒకప్పుడు వ్యవసాయ ఆధారిత గ్రామం. ప్రస్తుతం వంట మేస్త్రుల కేంద్రంగా ఈ గ్రామం మారింది. మొదట వంట మేస్త్రిగా గుర్తింపు పొందింది వద్రాణపు కోటేశ్వరరావు. సుమారు 45 ఏళ్ల క్రితం ఆయన తన చేతి వంటల రుచితో గ్రామానికి పేరు తెచ్చారు. వద్రాణపు స్ఫూర్తితో ఆ గ్రామస్తులు వంటల తయారీలో మెలకువలు నేర్చుకుని దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు ప్రపంచ దేశాల్లో సైతం తెలుగింటి వంటల రుచులను అందించి మెప్పిస్తున్నారు. ప్రస్తుతం 3,200 మంది జనాభా ఉన్న ఈ గ్రామంలో రెండు వేల మంది వరకు వంట మేస్త్రులు ఉన్నారు. ఇంజినీరింగ్ కోర్సులు పూర్తిచేసిన వారు కూడా తమ పూర్వీకుల వారసత్వంగా పాకశాస్త్రంలోనే ఉపాధి చూసుకుంటున్నారు.

వంట ఏదైనా టేస్ట్ అదుర్స్

ఇందుపల్లి గ్రామస్తులు వంటల తయారీలో నిష్ణాతులు. శాకాహారం, మాంసాహారంలో సుమారు 200లకుపైగా రకాల వంటలను అవలీలగా సిద్ధం చేస్తారు. 25 రకాల బిర్యానీలు, 50 రకాలకుపైగా భోజనంలో వడ్డించే స్వీట్లు, 25 రకాల పచ్చళ్లు, పలు రకాల గుత్తి వంకాయ రెస్పీల తయారీ వీరి ప్రత్యేకత. ఒక ఫంక్షన్‌లో ఏక కాలంలో 40 రకాల వంటలతో భోజనాలు సిద్ధం చేయగల సమర్థులు వీరు. వారి ప్రావీణ్యాన్ని గుర్తించి తానా నిర్వాహకులు అమెరికాలో జరిగే తానా మహాసభలకు పిలిపించి వారి వంటలను అక్కడి వారికి రుచి చూపారు. తెలుగు వారు ఎక్కువగా నివసించే ఆస్ట్రేలియా, దుబాయ్, సింగపూర్, చైనా తదితర దేశాల్లో జరిగే వేడుకల్లో సైతం ఇందుపల్లి నలభీముల రుచులు తప్పనిసరి అయ్యింది.



స్టార్ హోటళ్లలో చెఫ్‌లుగా..

మారుతున్న కాలానికి అనుగుణంగా విదేశీ వంటల్లో ప్రావీణ్యం సంపాదించి ఇందుపల్లి గ్రామస్తులు కొందరు ఆయా దేశాల్లోని స్టార్ హోటళ్లలో చెఫ్‌లుగా ఉద్యోగాలు చేస్తున్నారు. ఇటీవల రెండు రోజుల పాటు జరిగిన వైఎస్సార్ సీపీ ప్లీనరీ సమావేశాలకు తరలివచ్చిన లక్షలాది మంది ఇందుపల్లి వంటల రుచికి ఫిదా అయ్యారు. వెయ్యి నుంచి లక్ష మందికైనా రుచిలో శుచిలో రాజీ పడకుండా వంట చేయగల సిద్ధహస్తులుగా గుర్తింపు పొందారు. ఒకే సారి మూడు లక్షల మందికైనా వంటలు అందించే సామర్థ్యం వీరి సొంతం. ప్రస్తుతం క్యాటరింగ్ రంగంలోకి కూడా అడుగు పెట్టిన ఇందుపల్లి గ్రామస్తులు రాష్ట్రంలోని వివిధ జిల్లాలతోపాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులోని పలు ప్రాంతాల్లో స్థిరపడ్డారు. ఇందుపల్లి వంటల ఆదరణకు అనుగుణంగా వారంతా ఆర్థికంగా ఎదిగి తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నారు. అంతే కాకుండా వీరివల్ల సహాయకులుగా, సప్లయిర్స్‌గా వందలాది మంది ఉపాధి పొందుతున్నారు. గ్రామంలోని వంటమేస్త్రులు అందరూ కలిసి 23 ఏళ్ల క్రితం షిర్డీ సాయిబాబా ఆలయం నిర్మించారు. జనవరిలోనే ఆలయ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించి సుమారు 20 వేల మందికి అన్నసంతర్పణ చేస్తారు.

వద్రాణపు విగ్రహం ఏర్పాటు చేస్తాం



నేడు ఇందుపల్లి గ్రామస్తులు దేశ, విదేశాల్లో వంటలు చేసేందుకు బాటలు వేసిన వద్రాణపు కోటేశ్వరరావు విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేసి ఆయన రుణం తీర్చుకుంటాం. కుటుంబ వారసత్వంగా వస్తున్న వంటల తయారీని ఎంపిక చేసుకుని కర్నాటక రాష్ట్రం బళ్లారిలో స్థిరపడ్డాను. క్యాటరింగ్‌లో ఎంతో మందికి ఉపాధి కల్పించే అవకాశం నాకు దక్కింది. లాభాల్లో కొంత సామాజిక సేవకు వెచ్చిస్తున్నాను.

– సీహెచ్.రాంబాబు, ఇందుపల్లి

బీటెక్ చేసినా వంటలే వృత్తి



నేను బీటెక్ చదివాను. ఈ చదువుతో మంచి ఉద్యోగం వస్తుంది. అయితే మా పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న వంటల తయారీ వృత్తినే ఇష్టంగా స్వీకరించాను. మా బంధుమిత్రులతో కలిసి వివిధ ఫంక్షన్లలో మా వంటశాస్త్ర ప్రావీణ్యం చూపుతున్నాను. రుచికరమైన వంటలను తయారు చేస్తూ ప్రజల మన్ననలు అందుకోవడాన్ని గర్వంగా భావిస్తున్నాను.

– కూరాకుల మాధవ, ఇందుపల్లి

అంతా వద్రాణపు చలువే



వద్రాణపు కోటేశ్వరరావు తన వంటలతో దివంగత వైఎస్సార్, ఎన్టీఆర్‌తో పాటు ఎందరో ప్రముఖులను మెప్పించారు. ఈ రోజు మా కుటుంబం ఆర్థికంగా స్థిరపడి పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దామంటే అది వద్రాణపు చలువే. ఎంతో మంది గ్రామస్తులతో పాటు నేను కూడా వంటలు నేర్చుకున్నాను. వివిధ రాష్ట్రాల్లో నాచేతి వంట రుచిచూపించి ప్రశంసలు అందుకున్నాను.

– ఎస్.కృష్ణ, ఇందుపల్లి

హోరాహోరీగా షూటింగ్‌బాల్ పోటీలు



పోటీల్లో విన్నర్‌గా నిలిచిన గుంటూరు మహిళల జట్టు

విజయవాడ స్పోర్ట్స్: ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) లీగ్ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ స్త్రీ, పురుషుల పోటీల్లో గుంటూరు, నెల్లూరు జిల్లాల జట్లు సత్తాచాటాయి. విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో శనివారం ఈ పోటీలు హోరాహోరీగా జరిగాయి. మహిళల విభాగంలో జరిగిన ఫైనల్స్‌లో గుంటూరు జట్టు విశాఖపట్నం జట్టును ఓడించి విజేతగా నిలిచింది. పురుషుల విభాగం ఫైనల్స్‌లో నెల్లూరు జట్టు పల్నాడు జట్టుపై గెలిచి విన్నర్ ట్రోఫీని అందుకుంది. మహిళల విభాగంలో విశాఖపట్నం జట్టు, పురుషుల విభాగంలో పల్నాడు జట్టు రన్నర్ ట్రోఫీలను అందుకున్నాయి. ఈ పోటీలను ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఎస్.ఎ.అజీజ్ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి జోసఫ్, కృష్ణాజిల్లా సంఘం కార్యదర్శి కిషోర్, టోర్నమెంట్ డైరెక్టర్ మనోహర్‌రెడ్డి ఈ పోటీలను పర్యవేక్షించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

పోలీస్ కమిషనర్ రాణా



బ్యాంకు అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ టి.కె.రాణా

విజయవాడ స్పోర్ట్స్: సైబర్ నేరాలపై బ్యాంకు అధికారులు, సిబ్బంది అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టి.కె.రాణా సూచించారు. విజయవాడ సూర్యారావుపేట ఎస్‌బీఐ జోనల్ కార్యాలయంలో 'బ్యాంకుల భద్రత.. సైబర్ భద్రత' అంశంపై శనివారం జరిగిన సమావేశంలో సీపీ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. బ్యాంకుల, ఏటీఎంల వద్ద నేర నిరోధక అలారాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. బ్యాంకుల్లో పని చేసే అవుట్ సోర్సింగ్ సిబ్బంది పనితీరును మేనేజర్లు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. నగర శివార్లలోని బ్యాంకులు, ఏటీఎంల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని, సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలని సూచించారు. గతంలో జరిగిన బ్యాంకు దొంగతనాలపై సమీక్షలు నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టం, వేలి ముద్రల ద్వారా నగదు తీసుకునే ఖాతాదారులకు ఆన్‌లైన్ లావాదేవీపై అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకులు సొంత ఈ మెయిల్స్ వాడి హై సెక్యూరిటీ పాస్‌వర్డ్‌లను ఉపయోగిస్తే సైబర్ దాడులను అరికట్టవచ్చని వివరించారు. ఫోన్ ద్వారా ఖాతాదారుల కేవైసీ వివరాలు తెలుసుకుని, వారి అకౌంట్ బ్లాక్ అయిందని భయభ్రాంతులకు గురి చేసి, కరెంటు బిల్లు చెల్లించాలని నమ్మించడం ద్వారా జరిగే సైబర్ మోసాలపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో డీసీపీ మేరీప్రశాంతి పాల్గొన్నారు.



బీ ఫార్మసీ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు

చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణా విశ్వవిద్యాలయంలోని ఫార్మసీ కళాశాలలో బీఫార్మసీ కోర్సులో మిగిలిన సీట్లకు తన కార్యాలయంలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ కిరణ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24వ తేదీ ఉదయం పది నుంచి 11 గంటల్లోపు అభ్యర్థులు రిపోర్ట్ చేయాలని సూచించారు. రూ.1200 ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలని, సీటు పొందేవారు ఏపీ ఈఏపీసెట్-2022 ర్యాంకుతో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లను సమర్పించాలని సూచించారు. సీటు పొందిన అభ్యర్థులు వెంటనే సంబంధిత విభాగాధిపతి, ప్రిన్సిపాల్ కార్యాలయంలో నిర్ణీత ఫీజు చెల్లించి అడ్మిషన్‌ను ధ్రువీకరించుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు 94408 72455 సెల్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

రేపు బీఎస్ఎన్ఎల్ కస్టమర్ మీట్

మధురానగర్(విజయవాడసెంట్రల్): బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సమస్యలను స్వయంగా తెలుసుకుని సత్వరమే పరిష్కరించేందుకు ఈ నెల 23వ తేదీన టెలిఫోన్ కస్టమర్ మీట్ నిర్వహిస్తున్నామని సబ్ డివిజనల్ ఇంజినీర్ అహ్మద్ ఫిరోజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు వినియోగదారులు తమ సమస్యలను టెలిఫోన్ ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. విజయవాడ అర్బన్ వినియోగదారులు 0866-2575701, గన్నవరం, ఉయ్యూరు, గుడివాడ, కైకలూరు, చల్లపల్లి, అవనిగడ్డ, మచిలీపట్నం (రూరల్ ఈస్ట్) వారు 0866-2471122, హనుమాన్ జంక్షన్, నూజివీడు, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట, ఇబ్రహీంపట్నం (రూరల్ వెస్ట్) వారు 0866-2492422 నంబర్‌కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు. 0866-2444388 నంబర్‌లో అకౌంట్స్ ఆఫీసర్‌ను కూడా సంప్రదించవచ్చని సూచించారు.

స్పందన మానసిక వికాస కేంద్రానికి రూ.లక్ష విరాళం



విరాళం నగదును అందజేస్తున్న దాతలు

గన్నవరం: దివ్యాంగులకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ వేములపల్లి అనూరాధ అన్నారు. మండలంలోని దావాజిగూడెంలో ఉన్న స్పందన మానసిక వికాస కేంద్రంలోని దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రవాసాంధ్రులైన అనూరాధ కుమారుడు, కోడలు కాజా విజయరానా, ఆర్తి శనివారం రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా అనూరాధ మాట్లాడుతూ.. స్పందన ద్వారా దివ్యాంగులు, పేదలు, వృద్ధులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. దివ్యాంగులకు ఉచిత విద్య, వైద్యం, భోజన, రవాణా సదుపాయాలు కల్పించడం అభినందనీయమని దాత విజయరానా పేర్కొన్నారు. అందుకే స్పందనకు తమవంతు సహకారం అందించినట్లు తెలిపారు. దాతలకు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ కృతజ్ఞతలు తెలిపారు. వికాస కేంద్రం కార్యదర్శి రజితవెంకట్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆట్యాపాట్యా క్రీడాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

విజయవాడ స్పోర్ట్స్: రాష్ట్రంలో ఆట్యాపాట్యా క్రీడను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు ఆంధ్రప్రదేశ్ ఆట్యాపాట్యా అసోసియేషన్ కార్యదర్శి ఆర్.శ్రీచరణ్ తెలిపారు. ఆట్యాపాట్యా రాష్ట్ర సంఘం ఎన్నికలు విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో శనివారం జరిగాయి. ఎన్నికల అధికారిగా హైకోర్టు న్యాయవాది ఎస్.ప్రవీణ్, పరిశీలకులుగా ఎన్టీఆర్ జిల్లా డీఎస్ఏ చీఫ్ కోచ్ ఎస్.ఎ.అజీజ్, రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధి శివరామ్ వ్యవహరించారు. సంఘ సీఈఓగా ఆర్.డి.ప్రసాద్, అధ్యక్షుడిగా కె.జబీజ్(తూర్పుగోదావరి), ఉపాధ్యక్షులుగా ఆర్.అప్పలస్వామి(కృష్ణా), కె.నాగరత్నమయ్య(కర్నూలు), కె.సునీత(బాపట్ల), కార్యదర్శిగా ఆర్.శ్రీచరణ్(కృష్ణా), సహాయ కార్యదర్శులుగా పి.ప్రశాంత్ కుమార్ (కాకినాడ), షేక్ సాహిద(అనంతపురం), ఎం.కుల్లయప్పనాయక్ (సత్యసాయి), కోశాధికారిగా కె.కృష్ణారెడ్డి(ఎన్టీఆర్), కార్యవర్గ సభ్యులుగా ఎ.గోవింద్(విజయనగరం), జి.కిరణ్‌వర్మ(పశ్చిమగోదావరి), వి.రోహిత్‌జోయల్(పల్నాడు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం జరిగిన సర్వసభ్య సమావేశం తీర్మానాలను నూతన కార్యదర్శి శ్రీచరణ్ విలేకరులకు వెల్లడించారు. రంభ స్పోర్ట్స్ అకాడమీతో జాతీయ పోటీలకు వెళ్లే జట్లకు ఉచిత శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామన్నారు. మేలో సీనియర్ స్త్రీ,పురుషుల పోటీలను కర్నూలులో, జూలైలో జూనియర్ స్త్రీ, పురుషుల పోటీలను ప్రకాశం జిల్లాలో, సబ్ జూనియర్ స్త్రీ,పురుషుల పోటీలను అక్టోబర్‌లో పల్నాడు జిల్లాలో నిర్వహిస్తా మని తెలిపారు. జాతీయ పోటీలకు వెళ్లే జట్లకు వారం పాటు నిపుణులైన కోచ్‌లతో శిక్షణ ఇప్పిస్తామన్నారు. ఈ క్రీడకు గుర్తింపు ఇచ్చిన శాప్ వీసీ, ఎండీ డాక్టర్ ఎస్.ప్రభాకరరెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారుల ఉద్యోగ, ఉన్నత విద్య అవకాశాలకు ఇబ్బందిగా మారిన జీఓ 74ను రద్దు చేయాలని కోరారు. నూతన కార్యవర్గాన్ని ఒలింపిక్ అసోసియే షన్ కార్యదర్శి కె.పి.రావు, షూటింగ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి జోసఫ్ అభినందించారు.



రేపు వైద్య శిబిరం

గన్నవరం: విశ్రాంత ఉద్యోగుల సేవా భవన్‌లో ఈ నెల 23న ఉచిత కంటి, నేత్ర వైద్య శిబిరం నిర్వహించను న్నట్లు రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుటపల్లి శివప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడకు చెందిన కృష్ణసాయి డెంటల్ కేర్, మ్యాక్సివిజన్ ఐ హాస్పటల్ వైద్యుల నేతృత్వంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

తిరువూరు:ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని చీమలపాడు పెద్దతండా అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ సిరి తనిఖీ చేశారు. పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, గర్భిణులకు సరఫరా చేస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పరిశీలించారు. బరువు తక్కువ ఉన్న పిల్లల విషయంలో తల్లులు తగు జాగ్రత్త వహించి ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రానికి పంపాలని, పౌష్టికాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలని, రక్తహీనత కలిగిన గర్భిణులపై అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ప్రాజెక్టు డైరెక్టరు ఉమాదేవి, సీడీపీఓ సత్యవతి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

BANK Clerks POs
RRB (Railway Recruitment Board) SSC (Staff Selection Commission)
and All other Competitive Exams
Batches on 28-1-2023 (10 am - 1 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Ph 2438383, 2441177, 9392668899
www.sreedharscce.com

WANTED TEACHING STAFF
DON BOSCO SCHOOL (CBSE), Gunadala
PRE-PRIMARY / PRIMARY / SECONDARY :
For All the Subjects
Qualification: D.Ed. B.Ed (Fluency in English is must)
Last Date to submit Resume : 10th February
Online or Offline e-mail:
dbschoolgunadalacbse@gmail.com
Contact: 7995314443

వికాస్ విద్యాసంస్థలు
విస్సన్నపేట & విజయవాడ
మేనేజ్‌మెంట్ సీట్లు కలవు
Pharma.D, B-Pharmacy
D-Pharmacy ✆ 9951432997
B.Ed, M.Ed, D.El.Ed
UG.D.P.Ed ✆ 9492485802
Hostel Facility available

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION
■ శ్రీవాణి టిప్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

HOME TUITIONS
■ ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT అలీ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర॥ VJA. ✆ 92900 05677, 74165 35749

REAL ESTATE
■ గొల్లపూడి, రాయనపాడు పరిసర ప్రాంతాలలో RK, కల్పతరువు & జనచైతన్య మరియే ఇతర వెంచర్లలోనైనా మీ ప్లాట్లు స్పాట్ రిజిస్ట్రేషన్ కొరకు అమ్మదలచిన వారు పూర్తి వివరాలతో సంప్ర : ✆ 83096 51864

FLAT FOR SALE
■ విజయవాడ, మధురానగర్‌లో 21-11-15-6 వెంకటేశ్వర రెసిడెన్సీ నందు GF2 ప్లింత్ 366 చ॥అ॥ అమ్మకమునకు కలదు. సంప్ర ✆ 99494 02664, 94901 13507

■ 3 BHK Flat 1917 Sft with Car Parking @ Mahanadu Road, Near Yalamanchali Hights, Tulasi Residency, East Facing Flat for Sale ✆ 93057 79999

■ విజయవాడ, అయ్యప్పనగర్‌లో ఈస్ట్ ఫేసింగ్ గల 3 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి ✆ 86398 48169

■ సత్యనారాయణపురం బాబూరావు మేడ దగ్గర ఫ్లోర్‌కి 1 చొప్పున 3 BHK ఫ్లాట్స్, నందమూరి నగర్ రుక్మిణి ఎన్‌క్లేవ్‌లో 2 BHK, మారుతీనగర్‌లో 4 BHK, రామకృష్ణా పురంలో 2 BHK ఫ్లాట్స్ అమ్మకం. పైపులరోడ్డు 1st ఫ్లోర్‌లో షాపులు అమ్మకం. ✆ 94403 20398, 93934 24991, 92945 61111

■ కానూరు మరియు మురళీనగర్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా వున్న ఇండిపెండెంట్ హౌసెస్ మరియు గ్రూప్ హౌస్ న్యూ 3 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలవు. ✆ 70750 17255

■ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, షిర్డీ సాయి హైట్స్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్స్ (1430 చ.అ) లోన్ సౌకర్యంతో అమ్మకం. ✆ 98492 42413

■ 2 BHK Flat for Sale, Enikepadu, Near Anu my Baby Hospital, Walkable distance to NH. 40 Lakhs Ready to occupy ✆ 85007 38153

■ కానూరు, కెన్నెడీ స్కూల్ వెనుక, ఫ్లోర్‌కి ఒక ఫ్లాట్ చొప్పున 3 BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధముగా ఉన్నవి అమ్మకమునకు కలవు. ✆ 94922 70170

■ VJA అయ్యప్ప నగర్ 4వ V.S రోడ్‌లో న్యూ 2 BHK ఫ్లాట్స్ (1156 SFT) లిఫ్ట్ జనరేటర్ కార్ పార్కింగ్ సౌకర్యంతో 4th ఫ్లోర్ E/F, 3rd ఫ్లోర్ E/W/F అమ్మకానికి కలదు. 81792 94103

HOUSE FOR SALE
■ విజయవాడ, రామకృష్ణాపురం, 4వ లైన్ (దేవినగర్) దగ్గర 180 చ.గ. గ్రౌండ్, 1st ఫ్లోర్ గల ఇండివిడ్యువల్ తూర్పు ఫేసింగ్ ఇల్లు అమ్మకం. ✆ 9389998999, 9777777677

■ ఎనికేపాడు, కరెన్సీ నగర్, భారతీనగర్, గురునానక్ కాలనీ, సూర్యారావుపేట, సింగ్ నగర్‌లలో ఖాళీ స్థలములు, హౌస్‌లు & అపార్ట్‌మెంట్‌లు అమ్మకం ✆ 90147 30072

■ సింగ్‌నగర్ పైపుల రోడ్ దగ్గరలో 72 చ॥గ॥లు. ఇండిపెండెంట్ Houses కలవు. 37 Lakhs లోను సౌకర్యం కలదు ✆ 98660 69898, 83286 43232

LAND FOR SALE
■ VJAకు 2 కి.మీ. పరిధిలో, వెదురుపావులూరు గ్రామంలో న్యూ గొల్లపూడి బైపాస్‌కు 2 కి.మీ పరిధిలో 1 ఎకరం భూమి అమ్మకం. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలు, వేర్ హౌస్ & ప్లాట్స్‌కు అనువైనది ✆ 89190 88232

■ కృష్ణాజిల్లా ఉయ్యూరు మండలం కాటూరు గ్రామములో అంబేద్కర్ నగర్ సర్వే నెం : 655-7బి నందు 0-30 సెంట్లు పొలము (మాగాణి భూమి)అమ్మకమునకు కలదు ✆ 89773 45063

FARM LAND FOR SALE
■ మన్న వికాస్ కాలేజి రోడ్‌లో, జగనన్న కాలనీ వెనుక 10 సెంట్లు రూ. 12 లక్షలకు, 20 సెంట్లు రూ. 19.8 లక్షలకు Farm Lands కలవు. ఫోన్ : 9848665559, 8186976666

PLOT FOR SALE
■ విజయవాడ, బందరు రోడ్డు, పెనమలూరు జిల్లా మధ్య గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో CRDA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు, హౌసెస్, బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. ✆ 94905 76729

■ గొల్లపూడి 1 సెంటర్, హైవేకి దగ్గరలో 260 చ॥గ॥ ఖాళీస్థలము ఇండ్లు, అపార్ట్‌మెంట్స్ మధ్య అఫీషియల్ క్లాస్ ఏరియాలో క్లియర్ టైటిల్స్‌తో అమ్మకం ✆ 94924 33953

House for sale
మొగల్ రాజపురం, శివాలయం, కరెంట్ బావికి దగ్గర లో గ్రౌండు, ఫస్టు, సెకండు ఫ్లోర్లు గల 200 చ.గ.ల లోని 2600 చ.అ.ల బిల్డప్ ఏరియా గల పడమర ఫేస్ ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకానికి కలదు సంప్రదించండి:
ఫోన్స్: 9989360022, 9640868065

■ గుంటూరు సిటీ, అమరావతి రోడ్డు, గోరంట్ల & లాం గ్రామాల పరిధిలోని మీ పాత ఫ్లాట్స్‌ను అమ్మదలచిన వారు అర్జంటుగా సంప్ర : ✆ 81849 55577

■ సొంత ఇల్లు - నిన్నటి కల - నేటి ఆశ - రేపటి అవసరం, బ్యాంక్ లోన్‌తో, పామర్రు బైపాస్ దగ్గర సెంటు 2.5ల. గుడ్లవల్లేరు కాలేజివద్ద సెంటు 2.5 ల. పెనమలూరులో సెంటు 5ల., తాడిగడప మున్సిపాలిటీ లో సెంటు 7.5 ల. నుండి. ✆ 82474 16189

■ ఫ్లాట్స్, విజయవాడ, బందర్‌రోడ్డు, పోరంకిలో 52 ఎకరాల మెగా గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఫ్లాట్స్, విల్లాస్ & ఇండిపెండెంట్ హౌసెస్ త్వరలో బుకింగ్స్ ఓపెన్ ✆ 93468 22484

■ J B Infra విజయవాడ హైవే ఫేసింగ్ చౌటుప్పల్ DTCP & RERA లేఔట్‌లో @ 7500- -13000/-, RRR దగ్గరలో సాగర్ హైవేలో HMDA ప్లాట్లు/విల్లాస్ ఫోన్ : 90006 93569

■ ఊటీ (Ooty Tamilnadu) అహ్లాదకరమైన వాతావరణంలో 7 ఎకరాల భూమి లో ఇల్లు గెస్ట్ హౌసెస్ మరియు విల్లాలు కట్టుటకు అమ్మబడును. ఫోన్ : 9500108888

LEASE
■ Warehouse Available for Lease near Lanchester Road, Guntur, 16000 Sft. Space Situated on 7000 Sq. yards Land. Cont.: 8790205228.

RENT
■ మంగళగిరి ఆటోనగర్ నందు 15000 చదరపు అడుగులు గల ఐదు అంతస్తుల భవనం (NRT Tech. Park Building (IVIS) కమర్షియల్ పర్పస్ కి లీజ్/రెంట్ కి ఇవ్వబడును.ఫోన్ :9177731512

TO-LET
■ కానూరు పాత కరెంటు ఆఫీసు వెనుక 4500 చ.అడుగులు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. ✆ 9885555686

■ యనమలకుదురు భగత్‌సింగ్ నగర్ రోడ్డు నెం. 8 నందు Deepu రెసిడెన్సీ, 1st ఫ్లోర్‌లో అన్ని వసతులు గల 2 B/R అద్దెకు కలదు. సంప్ర. ✆ 94412 79677, 92475 67177

■ అద్దెకు ఇవ్వబడును : డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ 41-2/3-17, మేడా రాములు గారి వీధి, కృష్ణలంక, పాత పోస్టాఫీసు బజార్, విజయవాడ. 78937 38999

TO-LET COMMERCIAL
■ 1500 sft. Ground Floor, with Car Parking. Opp. All India Radio, MG Road. For Offices, Godowns etc. ✆ 77990 44455, 92480 44456

■ కానూరు పంచాయితీరాజ్ కాలనీ, విజయ ఫార్మసీ కాలేజి దగ్గర 3700 Sft గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ ✆ 92464 99456, 94408 93357

SERVICES
■ ప్రశాంతి హోంకేర్ : ఇంటి పని, వంటపని, బేబికేర్, ఓల్డేజికేర్, పేషెంట్ కేర్ కొరకు పని మనుషులు, కేర్ టేకర్స్ పంపబడును. 12 గం॥ / 24 గం॥ సర్వీస్ కలదు. ఫోన్ : 94416 78478

BUSINESS OFFER
■ We Super Stockist of FMCG Products of Masalas & Deserts is looking for District wise Distributors in TS & AP. www.mleps.in Cont: 70329 43367

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

■ సంప్ర. సెల్: 79977 89771, బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్)

FUNCTION HALL
■ Hotel Kosala: మ్యారేజెస్, రిసెప్షన్స్, ఎంగేజ్‌మెంట్స్, పార్టీస్ & బర్త్‌డే సెలబ్రేషన్స్ కొరకు సరసమైన ధరలలో లభించును. January 20, 21, 22, 23, 24, 25, 28, 29 & 30, Februray 1, 3, 9, 10, 11, 12, 15, 16, 22, 23 24 25 & 26 ఏలూరు రోడ్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రక్కన, అప్సర థియేటర్ దగ్గర, విజయవాడ. సంప్రదించండి ✆ 888 55 32877

ASTROLOGY
■ తాళపత్రములు చూసి మీ బొటన వేలి ముద్రతో మీ పేర్లు, మీ కుటుంబ సభ్యుల పేర్లు మీ భవిష్యత్తు, మీ సమస్యలు వాటి పరిష్కారాలు చెప్పబడును. విజయవాడ. ✆ 83176 84903

HEALTH CARE
AYURVEDA
■ అన్ని రకముల మందులు, కీళ్ల నొప్పులు, ఉబ్బసం, చర్మ వ్యాధులు, పైల్స్, మధుమేహం, సెక్స్ సమస్యల ప్రభావవంతమైన ఫలితం, వాజీకరణం. డా॥ అశోక్ త్రిపాఠి-సెల్: 77388 97455

■ అన్ని రకముల ఆరోగ్య సమస్యలు కీళ్లనొప్పులు, సెక్స్ సమస్యలు, ఆడవారి ప్రాబ్లమ్స్, నాడీపట్టుకొని చూసి వనమూలిక ద్వారా మందులు ఇవ్వబడును. ఫోన్ : 9398981980

HOME FOODS
■ ఇంటికి క్యారీయర్స్ తెచ్చి ఇవ్వబడును. నెలవారీగా పెయిన్ గెస్ట్‌లకి సదుపాయం కలదు. లక్ష్మీదుర్గా కేటరింగ్, అన్ని శుభకార్యములకు కేటరింగ్ చేయబడును. ✆ 96524 50288, 63034 13766

PEST CONTROL
■ Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ. ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

WANTED
■ అంతర్జాతీయంగా గుర్తింపు ఉన్న సిప్ అబాకస్ (sip abacus) భవానీపురం బ్రాంచి నందు అబాకస్ టీచర్లుగా (భవానీపురం పరిసర ప్రాంతాల బొత్సాహిక మహిళలు / ప్లే స్కూల్ టీచర్లు) కావలెను. ✆ 92464 74989

■ Urgent: Experienced English Teacher is Required Immediately Capable of handling 6th to 10th, withcertificates. ✆ 97015 53433

■ Wanted Receptionist with good Experience and soft skills for our Clinic. Asian Dental, MG Road, VJA. Sal: 20,000/- Negotiable - ✆ 9912832520.

■ విజయవాడ, అయోధ్యనగర్, లోటస్ ఏరియాలో ఇంట్లో వంట పని / ఇంటిపని చేయుటకు 30-45 సం॥ ఆడ మనిషి కావలెను. ఉ. 6 గం.-11 గం. వరకు. ✆ 63040 46068

■ ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో పని చేయుటకు DRA Certified ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు టెలీకాలర్స్ కావలెను. సంప్ర ✆ 83415 89814, 99858 15314

■ విజయవాడ, గురునానక్ రోడ్డు, ప్రముఖ మెడికల్ షాపునందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన ఫార్మసిస్ట్ / ఫార్మా ఎయిడ్ కావలెను. ✆ 80089 17468, 98853 24561

■ ప్రముఖ హోంకేర్ ఏజెన్సీలో ఉపాధి అవకాశం. ఇంటి పని, వంట లేదా ఓల్డ్ ఏజ్, చిన్న పిల్లలకు ఆయా పనులు చేయు స్త్రీలు 20-45 సం॥లలోపు వారు కావలెను. జీతం, ఉచిత భోజన వసతి ✆ 88855 06477

■ అనుభవముగల టెలీకాలర్స్ కావలెను. డ్యూటీ : ఉ. 10-2 గం॥ వరకు. జీతం: 6 వేలు. డోర్-టు- డోర్ బిజినెస్ కార్డ్స్ పంచుటకు యువకులు కావలెను. రోజుకి 500/- ✆ 99666 34511

■ బజాజ్ ఫ్యాన్స్ & హోమ్ అప్లయన్స్ సర్వీస్ సెంటర్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (M/F) మరియు గీజర్లు, ఫ్యాన్లు, కూలర్స్ రిపేర్ చేయుటకు టెక్నీషియన్స్ కావలెను. గవర్నరుపేట ✆ 94409 90908

■ బందర్‌లోని NATURALS నందు వర్క్ చేయుటకు ఫ్రంట్ ఆఫీస్ రిసెప్షనిస్ట్ & ప్రముఖ రెస్టారెంట్ నందు వర్క్ చేయుటకు కిచెన్ సూపర్‌వైజర్, మేనేజర్‌కావలెను. అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత. ✆ 9701014646

■ శ్రీరామ్ చిట్స్ / లైఫ్ ఇన్సూరెన్స్,గుడివాడ, మచిలీపట్నం, నూజివీడు, ఉయ్యూరు మరియు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు మేనేజ్‌మెంట్ ట్రైనీస్ & బ్రాంచ్ ఇన్‌చార్జెస్ కావలెను. Q: ఏదేని డిగ్రీ, Age : 32 సం॥లోపు, జీ : 20 వేలు +ఇన్సెంటివ్స్, ఇంటర్వ్యూ తేది : 22-1-23, ఉ॥ 10 గం॥ల నుండి. ఇంటర్వ్యూ స్థలం : Opp. రైతు బజార్, శ్రీరామ్ చిట్స్ ప్రై.లి. గుడివాడ. ✆ 98868 92383, 76740 69904

■ Wanted Admin & Accountant CC TV Alarm Technicians. Qly: Degreee, ITI, Diploma. E-mail: bhanu@dollarmart.in ✆ 88852 45677

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, బోర్స్ డ్రైవరు-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646.

■ Join as LIC agent earn Rs. 15,000 pm + Stipend. P/Full time. Vehicle & Housing Loan. Qulf. SSC to B.Tech age. 21 above ✆ 98858 23566

2 & 3 BHK DELUXE FLATS
గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి.
2 BHK 30 Lakhs
3 BHK 52 Lakhs Onwards
AP CRDA Approved flats
MP Developers
89 85 65 0007

■ NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561

■ Required females as Customer relationship executive Must know Telugu, Hindi & English Preferred experience. Salary - 2,16,000/- - 3,60,000/- anum ✆ 99668 41951

■ సెక్యూరిటీ గార్డులు కావలెను, డ్యూటీ: 8 గం, జీ. 11,000 & 12 గం, జీ. 15,500 ESI, PFతో కలిపి. విజయవాడ వారు మాత్రమే సె॥సూపర్ వైజర్స్ కావలెను. సంప్ర॥ ✆ 86393 88373

■ సూరంపల్లి, గొల్లపూడి, విజయవాడ సిటీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (స్త్రీ/పు) లు కావలెను. డ్యూటీ 12 (గం) మంచి జీతం + వసతి కలదు. ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. ✆ 92472 71222, 96423 13999

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498

■ మీరు మీ ఖాళీ సమయంలో Android Mobile ద్వారా 2 నుండి 3 గం. పని చేస్తూ, నెలకు 20-30 వేల వరకు సంపాదించుకునే అవకాశం సంప్ర. ✆ 85558 44257

■ మా సెక్యూరిటీ సంస్థకు మార్కెటింగ్ మేనేజర్స్, సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ మరియు ఆయాలు కావలెను. ✆ 89771 28999, 95159 10906

■ టాటా ఏస్ వాహనమునడుపుటకు లైసెన్స్ కలిగిన ఆటోడ్రైవర్లు మరియు హెల్పర్లు విజయవాడ లోకల్ నందు లోడింగ్ & అన్‌లోడింగ్ చేయుటకు కావలెను. మంచి జీతం ✆ 97040 70426

■ శ్రీరామ్ ఫైనాన్స్ లి., ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు, మైలవరం బ్రాంచ్‌ల నందు పనిచేయుటకు మార్కెటింగ్ & రికవరీ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత : డిగ్రీ, VTPS రోడ్, పోలీస్ స్టేషన్ ఎదురు, ఇబ్రహీంపట్నం ✆ 75697 77898, 87907 04221

■ స్త్రీ/పు క్లర్క్స్, కంప్యూటర్ టెలీకాలర్స్, సెక్షన్ మేనేజర్స్, డిగ్రీ, ఆపైన చదివిన వారు కావలెను. రోహిణి, VJA-3 ✆ 94401 57931, 94904 16355

■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ప్రదేశం : గుంటూరు, ఆటోనగర్, గుణదల, 12 గం. డ్యూటీ, మంచి జీతం + ఇన్సెంటివ్స్, వ: Below 50yrs. వసతిసదుపాయం. 94925 68685

■ Sales & Service Engineers, Qly : Dip. Electronics / B.Sc., Electronics. Divis Medical Systems, VJA, Hyderabad ✆ 98853 27399, 84989 68592

■ మా సెక్యూరిటీ సంస్థ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు, సూపర్‌వైజర్స్, హౌస్ కీపర్స్, ఆయాలు, వార్డు బాయిస్, పార్కింగ్ డ్రైవర్లు కావలెను. ✆ 89194 17824

■ Min. డిగ్రీ Qualification తో Male / Female అభ్యర్థులు కావలెను. (Typing / Field Works) ✆ 89772 29370, 89194 53553

■ Wanted HR Admin. Telecallers, Data Entry Operators in VJA & Gosala, Qly : Deg. Sal : 10K - 15K + incentives + Bonus. Office Timings : 9-30 am to 6 pm ✆ 99129 49835

■ సెక్యూరిటీ గార్డ్స్, వార్డ్ బాయ్స్ : విజయవాడ ప్రసాదంపాడు & నక్కలరోడ్డు ఏరియాలలో పనిచేయుటకు కావలెను. ✆ 93982 32899, 88858 91603

■ విజయవాడ, బెనిజ్ సెంటర్‌లో సాంగ్స్ డౌన్‌లోడ్ చేయుటకు యువకులు కావలెను. సంప్రదించండి ✆ 99852 96525

■ విజయవాడలోని ఇంటీరియల్ ఆఫీసునందు 2 వీలర్ వున్న మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం వున్న లేడీ రిసెప్షనిస్టు కావలెను ✆ 81432 52510, 89777 88166

■ ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. విక్రమ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ & సర్జరీ హాస్పిటల్ (నాన్-కోవిడ్) పంటకాలువ రోడ్డు, పటమట, VJA ✆ 88855 61231

■ పొలం దగ్గర కాపలా ఉండుటకు : భార్యా భర్తలు కావలెను. మచిలీపట్నం చుట్టుప్రక్కల వారు సంప్రదించగలరు. వివరాలకు ✆ 92467 60655

■ VJAలో/నూజివీడు వద్ద గల వట్టిగుడిపాడులో పనిచేయుటకు మేల్ సెక్యూరిటీ గార్డులు, అనుభవం గల SO కావలెను. మంచి జీతం + PF + ESI. Q:10th-Inter. Age: 23-45Y. ✆ 94412 39336

■ 10th చదివిన 30 సం॥లోపు M/F హెల్పర్లు ఉపేంద్ర హోమియో సెంటర్, ఏలూరు రోడ్డు, పాత వినోద థియేటర్ రోడ్డు, విజయవాడ నందు చేయుటకు కావలెను. ✆ 0866-2572266

■ ఇప్పుడు మీ బైక్ మీకు ఆదాయం తెస్తుంది. Rs. 1500/Day. Benifits : P/F జాబ్, సౌకర్యవంతమైన పని వేళలు, డైలీ/వీక్లీ ఇన్సెంటివ్స్, ఇన్సూరెన్స్ 5 లక్షలు వరకు. ఫోన్ : 040-49174208 / 94413 26013

■ మా సంస్థ నందు Delevery Executive గా వర్క్ చేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను. ఆదాయం రోజుకు 1500 + ఆపైన. Cont: 70751 11363, 93464 57282

■ విజయవాడలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ వారికి మార్కెటింగ్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. రిటైర్డ్ ఉద్యోగస్తులు, టీచర్స్, ఇన్సూరెన్స్ ఏజెంట్స్‌కు ప్రాధాన్యత మంచి హోదా+కమిషన్+ ఇన్సెంటివ్స్. 9666666034

■ విజయవాడలో గల మా ఆఫీసు నందు పని చేయుటకు Male Executives కావలెను. Fixed Salary : 10,000/-, Two Wheeler & D.L Must, No Targets. Contact: 99856 78958

■ విజయవాడలోని ప్రముఖ రియల్ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు ఫ్రంట్ ఆఫీస్(F), మార్కెటింగ్ మేనేజర్స్, డిజిటల్ మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 81253 56297

■ VJA భవానిపురం, పైపులరోడ్డు, YSR కాలనీ, తాడేపల్లి మణిపాల్ ఆసుపత్రి దగ్గర ప్రాంతములో పని చేయుటకు Exp సె॥గార్డ్స్, Qul: 10th వ: 45, హౌ॥కీ॥ లేడీస్ కావలెను. 9951387899

■ ఒక సరైయిన రోజువారి ఆదాయ అవకాశం. కేవలం అతి తక్కువ పెట్టుబడితో ఒక మంచి ప్రయత్నం ఇప్పుడే ప్రారంభించండి. Dont Miss. సంప్ర. 77939 87988

■ బ్రాహ్మణ వంటవారు కావలెను. కాయపురం గ్రామం (ఉయ్యూరుకు 8 కి.మీ)లో కుటుంబమునకు వంట చేయుటకు బ్రాహ్మణ మనిషి /దంపతులు కావలెను. నివాస గృహము, మంచి జీతము. వివరములకు 94400 52198

■ విజయవాడలోని ప్రముఖ కామర్స్ విద్యాసంస్థ శ్రీ మేధా కాలేజీ నందు పని చేయుటకు జూనియర్ లెక్చరర్స్: మాథ్స్-01, ఇంగ్లీష్ -01, వార్డెన్స్-01, టెలికాలర్స్ F-10, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M-4 కావలెను. 90320 04637

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15 వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586

■ మెట్రో పాలిటన్ హోటల్‌లోకి స్టాఫ్ కావలెను. 1.కిచెన్ స్టాఫ్ నార్త్ ఇండియన్, చైనీస్, సౌత్ ఇండియన్, 2. fnb సర్వీస్ బాయ్, 3. హౌస్ కీపింగ్, 4. సెక్యూరిటీ గార్డ్స్, 5. ఫ్రంట్ ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. VJA. సంప్ర.72868 85598

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 95736 33520, 90596 33520

■ హారేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం, జీ. 18K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్ : 9640259968, 9640198899

■ Wanted Experienced Godown Incharge & Packing boys for Medical Agencies Srinivasa drugs Bhavanipuram. Ph : 8712726766

■ Vij శ్రీనిధి హోంకేర్ నందు పనికి ఆయాలు, వార్డు బాయ్స్, నర్సులు బేబికేర్, ఇంటి/వంట పనికి స్త్రీ / పు॥లు కావలెను, జీతం : 13-50K, రూం+మీల్స్. ఫోన్:9515019926, 7989776351

■ అంజన్న హోంకేర్ పెద్దవారికి పేషెంట్ కేర్/ఇంటి/వంటపని చేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 18,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో Hyd. Ph: 9966568882, 9963489661

■ షిర్డీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. Ph: 9391036931, 9246585901

■ VIP's ఇంట్లో పేషెంట్ ని చూసుకొవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp. Dr. Q.5th-Degree. 10-30 వేలు జీతం, భో-రూం ఫ్రీ, Hyd. Ph: 7995374999

■ Wanted Sales Person for Glass, Candles which Burning more than Ten Hours, good Looking WhatsApp : 9290750931.

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలను చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ సాక్షి పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



మైలవరంలో శిల్పాల తయారీ కార్ఖానా

శిల్ప కళా నైపుణ్యం !

కళలు, కళాకారులకు నిలయం మైలవరం. మండలంలోని వెల్వడంలో ఒక్క సిమెంట్ బస్తాతో శిల్ప కళాకారులు శివాలయాన్ని నిర్మించిన ఘనత ఉంది. ఇక్కడి వేణుగోపాల శిల్పశాలలో దేవాలయాలకు ధాతి ధ్వజ స్తంభాలు, దేవతామూర్తుల విగ్రహాలు, గ్రానైట్ పిల్లర్స్ తయారు చేస్తారు. దేవతా మూర్తుల విగ్రహాలు, రాతి ధ్వజ స్తంభాలు, రాతి సింహ ద్వారాలు తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలకు రవాణా చేస్తారు. శిల్పాలు తయారు చేయడానికి కావాల్సిన ముడి సరకు గ్రానైట్ రాయిని వరంగల్, ఒంగోలు ప్రాంతాల నుంచి తీసుకొస్తామని శిల్పి కొలుసు కృష్ణ తెలిపారు. ఒక ధ్వజ స్తంభం తయారు చేయాలంటే కనీసంగా నెల, రెండు నెలలు పడుతుందని చెప్పారు. మైలవరం



ఆలయంలో ప్రతిష్ఠించేందుకు సిద్ధమైన ధ్వజ స్తంభం

మైలవరంలో తయారైన విగ్రహాలు





పశువుల మందుల గోడౌన్లపై దాడులు

- ఆరుగురు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో ఏకకాలంలో దాడి
- లేబుల్స్ లేని అక్రమ నిల్వలు స్వాధీనం



పట్టుబడిన సరుకును సీజ్ చేస్తున్న అధికారులు

గుడివాడటౌన్ : లైసెన్స్, కంపెనీ లేబుల్స్ లేకుండా పశువులు, కోళ్లకు సంబంధించిన విటమిన్‌లు, ఇతర మందులు అక్రమంగా నిల్వ ఉంచిన సరుకును సీజ్ చేసినట్లు ఔషధ నియంత్రణ అధికారి (డ్రగ్ ఇన్‌స్పెక్టర్) డాక్టర్ బాలు తెలిపారు. రూరల్ మండలం రామనపూడి, నందివాడ మండలంలోని టెలిఫోన్ నగర్, జనార్ధనపురంలోని మూడు గోడౌన్‌లపై ఉభయ కృష్ణా జిల్లాలకు చెందిన ఆరుగురు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు శనివారం ఏకకాలంలో దాడులు నిర్వహించారు. లేబుల్స్ అంటించని 1 లీటరు, 5 లీటర్ల బాటిల్స్, క్యాన్‌లు, పెద్ద మొత్తంలో డ్రమ్ముల్లో మందులు నిల్వలు ఉన్నాయని చెప్పారు. నెల్లూరుకు చెందిన రెండు కంపెనీల వారు వీటిని అమ్మకాలు చేస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. మందులు తయారు చేసేవారు స్థానికంగా ఉండరని కొందరు మధ్యవర్తుల ద్వారా వ్యాపారం చేస్తుంటారన్నారు. ప్రధానంగా హెక్సాగాన్ కెమీబయో సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్, గ్రీన్‌విన్ బయో రెమిడీస్ ప్రైవేట్ లిమిటెడ్ లేబుల్స్, స్టిక్కర్లు ఇక్కడ లభ్యమయ్యాయని వెల్లడించారు. ఈ దాడుల్లో ప్రధానంగా రెండు అంశాలు వెలుగులోకి వచ్చాయని వివరించారు. ఒకటి అనుమతి లేకుండా వ్యాపారాలు చేయడం, రెండు లేబుల్స్ లేని మందులు నిల్వ ఉంచడం ప్రధాన నేరాలుగా గుర్తించామని స్పష్టం చేశారు. ఇంకా లోతుగా అన్వేషణ చేయాల్సి ఉందన్నారు. ఇవి సంబంధిత కంపెనీలకు చెందినవి ఐతే అక్రమ వ్యాపారం చేసినందుకు మూడు నుంచి ఏడేళ్ల జైలుశిక్ష, పట్టుబడిన సరుకు విలువకు మూడు రెట్లు జరిమానా విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఒకవేళ ఉత్పత్తులు కూడా అక్రమంగా చేస్తూ ఉంటే శిక్ష మరోరకంగా ఉంటుందన్నారు. సీజ్ చేసిన సరుకును సోమవారం కోర్టుకు తరలిస్తామని ఇన్‌స్పెక్టర్ బాలు తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌లు విజయవాడకు చెందిన గోపాలకృష్ణ, మచిలీపట్నంకు చెందిన ఎం. అరుణ, సురేష్, అన్వేష్‌రెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా పడి ఏడుగురికి గాయాలు



బోల్తాపడిన ఆటో, గాయాలపాలైన మహిళలు

గుడివాడటౌన్: ఆటో బోల్తా పడి ఏడుగురికి గాయాలైన ఘటన నందివాడ మండలం జనార్ధనపురం శివారు టెలిఫోన్ నగర్‌లో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. ఆరుగురు మహిళలు పట్టణానికి చెందిన ఓ కార్పొరేట్ పాఠశాలలో ఆయాలుగా పనిచేస్తున్నారు. విధులు ముగించుకుని తిరిగి గ్రామానికి వెళ్లే నేపథ్యంలో టెలిఫోన్ నగర్ సమీపించే సమయంలో ముందుగా సైకిల్‌పై వెళుతున్న బాలుడు ఒక్కసారిగా రోడ్డుకు అడ్డంగా సైకిల్ తిప్పాడు. బాలుడిని తప్పించే క్రమంలో ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టింది. దీంతో డ్రైవర్‌తో సహా ఆరుగురు మహిళలు గాయాలపాలయ్యారు. బాధితులను వైద్యం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో ప్రతిభ



అవార్డు గెలుపొందిన చిత్రం



సన్మానం అందుకుంటున్న దేవీవరప్రసాద్

అనిగండ్లపాడు(పెనుగంచిప్రోలు): జాతీయ స్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో మండలంలోని అనిగండ్లపాడు గ్రామానికి చెందిన అంగిరేకుల దేవీవరప్రసాద్ సత్తా చాటాడు. రాష్ట్రంలోని అరకులో ఈ నెల 17 నుంచి మూడు రోజుల పాటు ఐటీడీఏ ఆధ్వర్యంలో సంప్రదాయ గిరిజన జీవన విధానం విభాగంలో ఫొటో అవార్డు దక్కించుకున్నాడు. దేవీవరప్రసాద్‌ను శుక్రవారం ఫొటోగ్రఫీ వర్క్‌షాప్ నిర్వాహకులు చెట్టు మోహన్, గణపతి, మేకల శ్రీనివాసరావు, మారుతి, కుమారస్వామి జ్ఞాపికతో సన్మానించారు. గ్రామంలోని తన తండ్రి సీతారామ్ స్టూడియోలో ఉంటూ జాతీయ స్థాయిలో బహుమతి అందుకున్న దేవీవరప్రసాద్‌ను పలువురు అభినందించారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

హనుమాన్‌జంక్షన్ రూరల్: నూజివీడురోడ్డులోని రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి శనివారం రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదం చోటు చేసుకోవటంతో దుర్మరణం చెందాడు. స్థానికులు ఏలూరు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరకున్న ఏలూరు రైల్వే పోలీసులు మృతుడి వివరాల గురించి ఆరా తీశారు. రైలు ప్రమాద ఘటనపై దర్యాప్తు చేపట్టారు. మృతుడి వద్ద లభించిన ఆధారాలను బట్టి 65 సంవత్సరాలు వయస్సు ఉండవచ్చని, బిస్కెట్ రంగు పొడవు చేతుల చొక్కా ధరించి ఉన్నాడని తెలిపారు. చొక్కా కాలర్‌పై రాజేష్ టైలర్స్, మర్రిబంధం అనే అడ్రస్ ఉన్నట్లుగా గుర్తించారు. హెడ్ కానిస్టేబుల్ ఎస్.ఆదినారాయణ కేసు నమోదు చేశారు.

SAKSHI MEDIA GROUP
www.sakshi.com
పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులలో, మీ బంధుమిత్రులలో, మీ సహోద్యోగులలో ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా! అయితే వారికి తీపి గుర్తుగా సాక్షి ద్వారా తెలియజేయండి పదవీ విరమణ శుభాకాంక్షలు...
పద్మ ఆర్కేడ్ బిల్డింగ్, మలబార్ గోల్డ్ ఎదురు రోడ్, రుక్మిణి రైస్‌మిల్ రోడ్, లబ్బీపేట, విజయవాడ
ఫోన్స్ : 99122 25442, 99516 02865
15%

విజయవాడ,1 టౌన్ భవానీపురం	9010210386	ఉయ్యూరు - 9010577706	మైలవరం - 9951020399
2 టౌన్, గాంధీనగర్	9010201611	చల్లపల్లి - 9912220545	నందిగామ - 9010223734
మొగల్రాజపురం బందరు రోడ్డు	9010131135	గుడివాడ - 9951602865	జగ్గయ్యపేట - 9912220547
పటమట పెదమలూరు	9912220539	పెడన - 9912220543	మచిలీపట్నం - 9912220543
		నూజివీడు - 9912220544	కైకలూరు - 9951602985
		గన్నవరం - 9010210382	తిరువూరు - 9951020399